# ప్రార్థన
# 7

## దైవికమైన నడిపింపు, 1

నడిపింపు కొరకు మనం ప్రార్థిస్తాం; మనం దైవికమైన (గైడెన్స్) నడిపింపును వెదకాలి. సాక్ష్యాలు అనుమానంతో కూడినవి. ఏవి కోరబడుతూ ఉంటాయో సరిగ్గా అవి అలాగే ఉంటాయని నీవు గమనించాలి. ఓటమి ఏదీ సాక్షాధారాం కానేరదు. సంకేతాలను గూర్చి జాగ్రత్త. దైవిక నడిపింపు అని నీవు అనుకునేది సంపూర్ణము కాని మానవ మనసులోని అభిప్రాయాలు అయ్యుండవచ్చు. మనం ప్రార్థిస్తాం; అప్పుడు మనం ఆలకించి తిలకించుతాం. "దేవా, 'అవునో' లేక 'కాదో' నల్ల బల్లమీద వ్రాయి" అని మనమంటాం. "అవును," "కాదు" అని దేవుడు కేకవేయడం సులభమే కాని, యిది ఆయన చిత్తం కాదు. "తరువాత దినపు ప్రత్యక్షత" యొక్క వాసన అది కొట్టుతుంది. "అవును" లేక "కాదు" అని ఆయన చెప్పినట్లయితే, దానికి లోబడక పోయినట్లయితే పాపమౌతుంది. కేవలం మనం తెలిసికొనడం మాత్రమే కాదు, కీర్తన. 143:10 మరియు యోహాను 7:17, దేవుని చిత్తం జరిగించాలని బయలుపరుస్తాయి. మనలో ఎక్కువ మంది కేవలం ఎరగడానికి మాత్రమే ప్రార్థిస్తారు. ఒకడు జ్ఞానం కొరకు ప్రార్థిస్తాడు. ఒకడు సత్యం కొరకు ప్రార్థిస్తాడు. ఒకడు సత్యం కొరకు బైబిలు చదువుతాడు. "ప్రభువు నాతో మాట్లాడాడు" అని చెప్పడం మత భేదం కలిగించడమే! ఆయన యిప్పుడు అలా చేయడంలేదు. "ప్రభువు యిది చేయుమని అది చేయుమని చెప్పాడనడం" అవివేకపు చపలచిత్తం. అది దేవుని చిత్తం వెదకడమని లేఖనాల్లో ఎక్కడా చెప్పబడలేదు. దేవుని "మెల్లనైన, చిన్న స్వరం" వినిపించడం లేదు. లోపల కలిగే భావాలు ప్రత్యక్షతలు కావు. మనోభావాలను దైవికమైన ప్రత్యక్షతల స్థాయికి ఎత్తడం, సోది చెప్పడంతో సరసమాడినట్టే ఔతుంది. లేఖన సంబంధమైన మనిషి అనుభవాలమీద ఆనుకునే మనిషితో ఎన్నడూ అవకాశం తీసికోకూడదు.

దేవుడు సర్వోన్నతుడైన ఏలికయైయున్నాడు ... నరుడు నైతిక స్వేచ్ఛగలవాడైయున్నాడు. దేవుడు తన ఆధిపత్యాన్ని ఉల్లంఘించడు లేక మానవ స్వేచ్ఛా చిత్తంలో జోక్యం పుచ్చుకోడు. దేవుడు మనకు ఆహారమిస్తాడు కాని ఆయన వంటచేసి మనకు వడ్డించడు. మనుష్యుడు ప్రార్థనలకు ఎలా బదులిస్తాడో దేవుడును ప్రార్థనలకు అలాగే బదులిస్తాడు. నీవు పని చేయని దేనికొరకును ప్రార్థించకు. నీవే యిష్టపడనప్పుడు, నీవు దానికొరకు ప్రార్థించడం మానుకో. ప్రార్థనలకు ఎదుగుదలయు, పెద్దవానిగా బాధ్యత వహించుటయు అవసరం. "మనుష్యులుగా కార్యాలు జరిగించాలని" దేవుడు మనకు తెలియజేయుచున్నాడు.

ప్రార్థనా జవాబులు శీలంనుండి వస్తాయి. "మీలో ఎవనికైనను జ్ఞానము కొదువుగా

ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు. అయితే అతడు ఏమాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను" (యాకోబు 1:5, 6ఎ); "అయితే పైనుండివచ్చు జ్ఞానము మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధాన కరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను, మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునై యున్నది" (యాకోబు 3:17). తెలివికొరకు మనం ప్రార్థించము. దేవుడు తెలివి యొక్క పరిమాణమును (IQ) పెంచడు. ప్రార్థన మనలను తెలివిగలవారినిగా చేయదు, కాని దయగలవారినిగా చేస్తుంది. జ్ఞానమునకు వేరుగా ప్రత్యేకమైన జవాబులనియ్యడు ... ప్రార్థనవలన వచ్చే జ్ఞానము శీలం! పరిశుద్ధాత్మ ఒకన్ని దేవుని చిత్తంలో పెడుతుంది. దేవుడు మనలను శీలము యొక్క బలమునుండి నడిపిస్తాడు. మనకు జవాబు కావాలి! ఆత్మ సంబంధమైన మన అభివృద్ధిని దేవుడు కోరుతున్నాడు. లేఖనాలను మన హృదయంలో దాచుకొని, ఆత్మచేత మనం నింపబడాలి. మనకు క్రీస్తు మనస్సు కావాలి. మనం శిరస్సులోనికి ఎదగాలి. పాలు, ఆహారమునుండి వివేచనలోనికి ఎదగాలి.

పరిస్థితులను దేవుడు స్వాధీనం చేసికొంటాడు. అపవాది ఆటంకం కలుగజేస్తాడు. పౌలుకు ఈ వ్యత్యాసం తెలుసు, నాకు తెలియదు. పరిస్థితులలో దేవుడు పనిచేస్తాడు. ఆయన మనకొరకు తలుపులు తెరిచి, మూస్తూ ఉంటాడు. మనం దానికి లోబరచుకోవాలి. ఆయన మన ముఖాలకు తలుపులు వేసి కొట్టినా, దేవుడు యింకను మనకు ఉన్నాడు. మితిమించిన రీతిని మనం శోధింపబడేలా దేవుడు అనుమతించడు (1 కొరింథీ. 10:13). తప్పించుకునే మార్గాన్ని ఆయన ఏర్పాటు చేస్తాడు. ఏదియేలాగున్నా, మన ప్రవర్తనకు లేక శీలానికి మనమే బాధ్యులం. దుష్టునినుండి దేవుడు మనలను కాపాడతాడు (మత్తయి 6). మన నిర్ణయాలన్నిటిలో బైబిలు జ్ఞానమే నికరమైన గురుతుగా నిలిచిపోవాలి. ఆత్మచేత నింపబడడం అంటే మేలు కీడులు విచారించగలిగియుండాలి (హెబ్రీ. 5:12-14; ఎఫెసీ. 5:18; కొలస్సీ. 3:16). మనిషి దేవునికి లోబరచుకొంటాడు, దేవుడు పరిస్థితులను చేపడతాడు. మన వాహనపు వెనుక లైట్లతో దేవుని మనం చూడడం తేలిక. మరల, మరల - మనోభావాల విషయమై జాగ్రత్తగా ఉండండి: "హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు?" (యిర్మీయా 17:9).

మనం ప్రార్థనలో కుస్తీపడతాం; మనం ప్రార్థనలో ఎదుగుతాం; ప్రార్థనలో మనం పట్టుదల కలిగియుంటాం. నీవు ప్రార్థించేవరకు ప్రార్థించు! ప్రార్థన నీకు కొంత మేలు చేసేవరకు ప్రార్థించు. దేవుడు "సమస్యలు తీర్చేవాడు" కాదు, "అవసరాలు తీర్చేవాడు" కాదు. "ఆకాశంలో అవసారాలను తీర్చేమీటర్" కాదు. ఆయన మనలను మార్చుదానికి వస్తాడు. శ్రేష్ఠమైన వ్యక్తిగా కావాలని మనం ప్రార్థనను ముగించినప్పుడు ప్రార్థనకు జవాబు వస్తుంది. ప్రార్థనకు జవాబుల నివ్వాలని బహుగా ఉద్వేగం చెందకు; ప్రార్థనవలన వచ్చే జవాబులతో అధికంగా కష్టపడకు.

# ప్రార్థనలో క్రమ-శిక్షణ

## (మత్తయి 17:14-21)

"ఇట్టిది ప్రార్థన ఉపవాసమువలననే తప్ప మరొక విధంగా పోదు" (మత్తయి 17:21).

కొన్ని సంగతులు గాఢమైన ప్రార్థన ఉపవాసములనుండి మాత్రమే కలుగుతాయి! బాధింపబడిన తండ్రి దయ్యముపట్టిన తన పిచ్చి కుమారుని పక్షంగా ప్రభువైన యేసువద్దకు వచ్చి మనవి చేశాడు. దీనికి ముందు అతడు ఆయన అపొస్తలుల వద్దకు వానిని తోడుకొనిపోయాడు, అపొస్తలులవలన అది కాలేదు. ప్రభువు ఆ దయ్యాన్ని వెళ్లగొట్టాడు. అపొస్తలులు ప్రార్థన ఉపవాసాన్ని నిర్లక్ష్యం చేశారు గనుక దానిని వెళ్లగొట్టలేకపోయారని తెలియజేశాడు. ప్రార్థనలో యింకో సమస్యను యిది పరిచయం చేస్తుంది. అపొస్తలులు అంతక మునుపు విజయవంతంగా బాగు చేశారు. ఇతర సమస్యలను వారు చక్కపరచారు. తీవ్రమైన సంగతులు ఇంకా ఎక్కువ వాటిని కోరుతాయి! కఠినమైన విషయాలకు ప్రార్థన ఉపవాసాలు కావలసి వచ్చాయి. "నేను ప్రార్థనతో ప్రయత్నించాను అది పని చేయలేదు." నీవు ప్రయత్నించావా? నీవు నిజంగా ప్రార్థించావా? నీవు ఉపవాసమున్నావా? నీవు విశ్వాసం లేకయున్నావా? "అడుగు ... వెదకు ... తట్టు" అని ప్రభువు చెప్పాడు. సలహా చెప్పడంలో- "నీవు ప్రార్థించావా?" అనేది నా మొదటి ప్రశ్న. విషాదకరంగా, కొద్ది మంది చేసి ఉంటారు. ఎవరును ఎప్పుడే ఉపవాసముండలేదు. నీవు ఉన్నావా? నీవు ఉంటావా?

ఆత్మ సంబంధమైన స్థితి నేడు తిరిగి తీవ్రతతో కూడి ఉంది, అయితే అది బైబిలు తెలిపే ఆత్మ సంబంధమైన స్థితి కాదు. అది అవివేకమయ్యింది, వదరుబోతు తనంతో కూడింది, స్వార్థపరమయ్యింది. జనులు దేవుని "ఫీలవ్వ" గోరుతున్నారే గాని – "దేవుని ఎరుగ గోరడం" లేదు. "ప్రార్థించి నీవు ఏమి పొందగోరుతున్నావో దేవునికి చెప్పు" అని టి. వీ. ప్రసంగీకులు అంటున్నారు. ఇది అసంభవం. దేవుడు ప్రార్థనకు బందీకాడు. ఏ నరుడును దేవునికి ఆజ్ఞాపించలేడు. దేవుడు ఎవనికిని పూటపడియుండలేదు. కేవలం అడిగి పొందడమనేది యాంత్రికం. ప్రార్థన మత సంబంధమైన అహంభావపు రాక పోక కాదు. ప్రార్థన లోబరచుకొనడం, మూఢ నమ్మకం కాదు. ఆత్మ సంబంధమైన స్థితి. లేఖనంతోను, బుద్ధితోను సంబంధం కలిగియుండాలి. నేడు శిష్యులుగా ఉండడం పోయి ఆటలాడడం వచ్చింది. ప్రార్థన పని తమాషా కాదు. వారే శక్తియై యున్నారని తలంచి నందున అపొస్తలులు చేయలేకపోయారు. దేవుని శక్తి తమదేయన్నట్టు వారు తలంచారు. వారు తమ సొంత కనికరమును త్యాగాన్ని పనిలో పెట్ట తప్పిపోయారు.

జీవితంలో తక్కిన ప్రతిదానివలెనే ప్రార్థనకు కూడా క్రమశిక్షణ కావాలి. "క్రమశిక్షణ లేని ప్రార్థన పనిచేయదు" అని ప్రభువు సూచించాడు. ఒకానొక పియానో వాయిద్యగాడు 50,000

గంటలు సాధనం చేశాడు. ఇది రోజుకు 8 గంటల చొప్పున, 6, 250 దినాలు (అంటే 17 సంవత్సరాల 45 రోజులు). పడరేవిస్కి అనే ఆ పియానో వాయిద్యగానితో ఒక స్త్రీ – "అలా వాయించడానికి నా జీవితమే యిస్తానని" అంది. అతడు, "నేనలాగే ఇచ్చాను"[1] అని జవాబిచ్చాడు. ప్రార్థన కూడా, అలాగే, సమయము, ప్రయాస, సాధనం, త్యాగము అనేవాటిని డిమాండ్ చేస్తుంది.

## ప్రార్థన "స్వయం సలహా"తో కూడియుంది[2]

దేవుడు ప్రార్థనకు బదులిస్తాడు. దేవుడు మానవ విషయాల్లో జోక్యం పుచ్చుకోడనేది భిన్నమతావలంభనం. దేవుడు లోకాన్ని చేశాడు కాని దాన్ని దాని పనికి వదలివేశాడనే తత్వ శాస్త్రమిది. ఆయన మానవ చరిత్ర అనే వేదికమీద పని చేయలేడు, ఆయన మన జీవితాలలోనికి ప్రవేశించలేని నిస్సహాయుడని ఈ తప్పుడు సిద్ధాంతం అంటుంది. దేవుడు నేడు కార్యం జరిగించడని నమ్మే సహోదరులు ప్రార్థనను ఒక ఆజ్ఞకు కుదించివేస్తారు. దేయిజం అనే ఆ తప్పుడు సిద్ధాంతం తప్పిపోతుంది గాని దేవుడు తప్పిపోడు! దేవుడు నిజమైనవాడు, సజీవుడు, భూమి అనే ఈ గొప్ప గ్రహంపై పని చేయువాడు. దేవుడు మన జీవితాల్లో పని చేస్తాడు. దేవుడు ప్రార్థనలు విని జవాబు యిస్తాడు. ఇది మన విశ్వాసం!

ప్రార్థనలో ఎక్కువ భాగం స్వయం సలహాతో కూడినదైనా, ప్రార్థన మాత్రం స్వయం సలహా కాదు. మన ప్రార్థనలు మనలనే మార్చునప్పుడు అవి దేవుని ఎందుకు మార్చాలి? ప్రార్థనలు మనలను మార్చుతూ ఉంటాయి గనుక ప్రార్థనలు పరిస్థితులను మార్చుతూ ఉంటాయి. మనం ఎందుకు అధికంగా ప్రార్థించం? నేను చాలా అధికంగా ప్రసంగించి చాలా తక్కువగా ప్రార్థించాను. అంటే, నేను ప్రార్థించడం కంటెను ఎక్కువగా ప్రసంగించ డానికి క్రమశిక్షణ చేయబడ్డాను. ప్రార్థించడం కంటె ఎక్కువ చదవడంలో గడిపాను. నేను వేలకొలది పుస్తకాలు చదివాను. విషాదకరంగా, ప్రార్థించడంలో కంటె ఎక్కువగా చదవడంలో క్రమశిక్షణ చేయబడ్డాను. ప్రార్థించడంలో కంటె చదవడంలో శ్రేష్ఠంగా ఉన్నాను. ప్రార్థన ప్రజలను మార్చుతుంది; ప్రజలు పరిస్థితులను మార్చుతారు. ఒకేసారి ప్రార్థించడం, శపించడం ఎవనికి చేతనౌతుంది? సోమరితనం మన ప్రార్థనా జీవితాన్ని పాడుచేస్తుంది. ప్రార్థన తప్పించుకొనడం కాదు దేవుని ఎదుర్కొనడమైయుంది. నిజమైన ప్రార్థన మనం దేవునిమీద ఆధారపడుతున్నామనేదానికి స్పష్టముగా తెలిపే రుజువైయుంది.

## మన ప్రార్థనలకు మనమే బదులు చెప్పుకోవాలి

దేవుడు పని చేస్తాడు గనుక ప్రార్థన పని చేస్తుంది, కాని **ప్రార్థన సలిపోదు!** మత్తయి 17:14–21లో "ప్రార్థన ఉపవాసము" అని ప్రభువు చెప్పాడు. దేవుడు ప్రార్థనకు బదులిస్తాడు అయితే మనిషి ఉపవాసముంటాడు. మన విశ్వాసము, పని, త్యాగం యొక్క లేమినిబట్టి దేవుడు పరిమితి చేయబడతాడు. ప్రార్థన దానంతట అదే చాలదు. హెచ్చ్ లియో బోర్స్ "ముగింపబడని ప్రార్థనలు" అనే ప్రసంగం చేశాడు. మనుష్యుడు తన ప్రార్థనలకు తానే మొదట జవాబు చెప్పుకోవాలి. నీవు చేయనిదానిని వేరొకడు చేయాలని ఎందుకు అడుగుతావు? ప్రార్థించడం అంటే పని చేయడం; పని చేయడం అంటే ప్రార్థించడం.

పనికి, ఆలోచనకు లేక ప్రేమకు ప్రార్థన బదులుకాదు. పొలాలలోనికి వెళ్లి ప్రార్థించినంత మాత్రాన అవి దున్నబడవు. మనం దేన్ని చేయ బద్ధులం కాలేదో దానికొరకు మనం ప్రార్థన చేయలేం. ప్రార్థన ఎక్కువ చేస్తుందిగాని ప్రతిదానిని కాదు. ఒక కుటుంబం దారిద్ర్యతలో ఉంది గనుక సంఘం వచ్చి ప్రార్థించింది. ఒక పెద్ద బండినిండ చిల్లర సరకులతో ఒక వ్యవసాయంచేసే కుర్రవాడు తెచ్చాడు. "నేను నాయన ప్రార్థనలను తెచ్చాను" అని అతడన్నాడు! ఇద్దరు పిల్లలు బడికి వెళ్లడం ఆలస్యమయ్యింది. వారిలో ఒకడు "ఆగి ప్రార్థించుదాం" అని అన్నాడు. రెండవవాడు – "పరుగెత్తి ప్రార్థించుదాం" అని అన్నాడు. విధేయత నీ ప్రార్థనలకు రెక్కలను తగిలిస్తుంది. "నీ చిత్తాన్ని నేర్పించు" అని దావీదు ప్రార్థించలేదు. "నీ చిత్తమును చేయ నేర్పించుమని" అతడు అడిగాడు (కీర్తన. 143:10ఎ).

ప్రార్థన విధేయతకు బదులు కాదు. 1 యోహాను 3:17–24లో దేవుడు ప్రార్థనను విధేయతతో ముడివేస్తున్నాడు. మనం లోబడతాం గనుక మనం పొందుతాం. మనం మొదట యిస్తాం గనుక పొందుతాం. ఇవ్వనివాడు పొందలేడు. ప్రార్థన, విశ్వాసంవలె, క్రియలు లేకుండ మృతమైనదౌతుంది. "కోరికలే గుర్రాలైతే భిక్షగాళ్లే స్వారి చేస్తారు." విజయవంతమైన ప్రార్థన దేవుని వద్దనుండి మనం ఎంత పొందామనేది కాదు, ఆయన మనవద్దనుండి ఎంత పొందాడనేది. మన శ్రేష్ఠమైన దానిని ఆయనకు సమర్పించేవరకు దేవుడు తన శ్రేష్ఠమైనదానిని ప్రసాదించడు. ప్రార్థించిన తరువాత నీకు ఏమైనా కావాలంటే, ప్రార్థించకు ముందు పనులు జరిగించు.

## ప్రార్థన ధ్యానంతో కూడింది

మనకు ధ్యానం అవసరం!

> యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు (కీర్తన. 1:2).

> నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగానున్నది దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను (కీర్తన. 119:97).

స్వార్థపరమైన, చెడిపోయిన, అవివేకపు నాగరికత ధ్యానంలోనికి రాదు. ధ్యానం వద్దు … వద్దు … వద్దు. ధ్యానానికి సమయం కావాలి (మేము చాలా బిజీగా ఉన్నాం) నెమ్మదిగా ఉండడానికి మేము రేడియో, టీ. వీలను ఆపు చేయలేం. … ఏకాంతం (ఏకాంతం వేరే, ఒంటరితనం వేరే) … మనస్సాక్షి (మేము స్వ గౌరవంలో ఉన్నాం) … మరియు మార్పు (కావాలంటే మేము ఆపదలకు గురియౌతాం) ప్రార్థన తెలివిగల వివేకపు జవాబులో, యుక్తియో, అంతరార్థాన్ని ఊహించే మర్మమో, సూక్ష్మ బుద్ధితో నిచ్చే క్రొత్త వ్యాఖ్యానాలో కాదు – ప్రార్థన దేవుని ప్రసన్నతను అలవరచుకొనడం!

"నీవు దాన్ని ముగించేవరకు ఎన్నడు దినాన్ని ఆరంభించకు!" దినాన్ని దేవునికి సమర్పించడం ద్వారా దాన్ని ఆరాధించు. డ్యూటీకి రిపోర్టు చేయి. ఆ దినమంతటిలో మార్గం సరాళమవ్వడానికి ప్రార్థించు. "స్తుతి చెల్లించే విరామాలు తీసికో." దీనికంటె

ఎక్కువ ప్రాధాన్యతలను కోరేవాటిని నీ జీవితంనుండి తొలగించుకో ఒంటరిగా ఉండడం నేర్చుకో, ఒంటరి తనాన్ని ప్రేమించు. అప్పుడు నిన్ను నీవు దేవునికి అర్పించుకో. బైబిలులోని గొప్ప భక్తులు గాఢంగా ధ్యానం చేసినవారే.

ధ్యానించడానికి నెమరువేయడమనేది పర్యాయపదం. పల్లెటూరి బాలుడుగా, ఆవు "నెమరు వేసే" సంగతి నాకు తెలుసు. ధ్యానం అనేది "ఆలోచనను అరిగించుకొనడమే." ధ్యానమనేది "నూతన సంవత్సరపు తీర్మానం కాదు," అంటే యింకా కష్టపడి చేద్దామనేది కాదు. ధ్యానమనేది నమ్మికయుంచడం, ప్రయత్నించడం! ప్రార్థన మరణానికి అభ్యాసమై యుంది. సొంత యిష్టానికి అది మరణం. మనం ప్రార్థించేటప్పుడు, మన సమయానికిని, యిష్టానికిని చనిపోయినవారమై దేవుని చిత్తాన్ని రానిస్తాం. ప్రార్థన అహమునకు మృతి దేవునికి సమర్పణయునైయుంది. ధ్యానము మన జీవిత కేంద్రానికి తిరిగి వచ్చేలా మనకు అనుమతిస్తుంది.

## ప్రార్థనలో ఉపవాసం చేరి ఉంది

మనం ఉపవాసమందు నమ్మిక ఉంచం. నిజంగా మనకు నమ్మకమే ఉన్నట్టయితే, మనం ఉపవాసం ఉండేవారమే. నేడు ఉపవాసమనేది వింత, గతపు మత సంబంధమైన ఒక చిహ్నం. ఎలా నమ్ముతామో మనం అలా జీవిస్తాం. ఒకనికి కలిగిన బైబిలు అంతా తాను జీవించేదే. మత్తయి 17 ఉపవాసాన్ని బోధిస్తుంది. అపొస్తలులు చేయలేకపోయింది వారు విశ్వసింపకపోవడమే. వారు నమ్మలేదు లేకుంటే వారు ఉపవాసముండేవారే! వారు ఉపవాసముండనందున వారి ప్రార్థనలు కుంటుపడ్డాయి. మనం ఉపవాసముండం! సహోదరులు బహు బలహీనులు, బహు బలహీనమైన చిత్తంగలవారు, దాన్ని గూర్చి ఆలోచింపలేనంతగా, వినోదం కోరుతారు! ఉపవాసమనేది శతాబ్దాల తరబడి ఉంది. 1861–1964 మధ్య ఏ ప్రధానమైన పుస్తకం దానిమీద వ్రాయబడలేదు. అతి శ్రేష్ఠమైన పుస్తకం దానిపై దాదాపు 1580లో వ్రాయబడింది! ఉపవాసం లేకుండ సంఘాభివృద్ధిని మనం ఎలా యోచింపగలం?

బైబిల్లోని గొప్పవారు దాదాపు అందరు ఉపవాసమున్నారు: మోషే, సమూయేలు, ఏలీయా, దావీదు, దానియేలు, ఎస్తేరు, నెహెమ్యా, (బాప్తిస్మమిచ్చు) యోహాను, ప్రభువైన యేసు, పౌలు – అనేవారు యిందులో చేర్చబడ్డారు! క్రొత్త నిబంధన సంఘం ఉపవాసం చేసింది. ఉపవాసముండవలసినట్టు నిన్ను చేసేది ఏదీ లేనప్పుడు, ఎందుకు దేవునికి తొందర కలిగిస్తావ్; పౌలు తరచుగా ఉపవాసాలున్నాడు – పౌలులా మనం ఎందుకు ఉపవాసం ఉండకూడదు? సువార్త పరిచర్య కార్యక్రమం ఉపవాసంతోనే ఆరంభమయ్యింది (అపొ. 13:1, 2). పెద్దలు ఉపవాసంతో నియమించబడ్డారు (అపొ. 14:23). ప్రతి గొప్ప దుఃఖ పరిస్థితిని ఉపవాసంతోనే ఎదుర్కోవాలి.

ఉపవాసమనేది జీవించిన ప్రార్థన! అది నేర్పుతో తప్పును ఒప్పు చేసేది కాదు, గిమ్మిక్కూ కాదు. దేవునికిని మనకును మధ్య ఏదీ లేకుండా ఉండాలి. ఉపవాసంలో కొంత శ్రేష్ఠమైన దానికొరకు కొంత మంచిని వదలుకుంటాం. ఆత్మ శరీరాన్ని లోబరచుకొంటుంది. శరీరానికి వ్యాయామం ఎట్టిదో, ఆత్మకు ఉపవాసం అట్టిది. ప్రార్థన అభ్యాసం. ప్రార్థించు! అది

పరిపూర్ణతనిచ్చే అభ్యాసమేగాని, సిద్ధాంతం కాదు. అలా చేయడానికి నేర్చుకోవాలి. కార్యం స్వభావాన్ని నిర్ణయిస్తుంది. సాధ్యమైన దానికొరకు, సాధ్యమయిన అసాధ్యమైన దానికొరకు ప్రార్థించు – ఎందుకంటే దేవునికి సమస్తము సాధ్యమే!

## ప్రార్థన పట్టువీడనిది

ఉపమానాలు "భూలోకాన్ని తల్లక్రిందులు" చేస్తాయి. అవి మనకు దిగ్భ్రమ కలిగిస్తాయి. లూకా 18 యిలా ఆరంభమౌతుంది: "వారు విసుకక నిత్యము ప్రార్థన చేయుచుండవలెననుటకు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను." "అన్యాయస్థుడైన న్యాయాధిపతి" అని చెప్పబడే ఉపమానానికి ఇది నాంది. చట్ట సంబంధమైన అవసరతతో ఒక విధవరాలు విసుకకయున్నట్టు ప్రభువు చెప్పాడు. ఆ న్యాయాధిపతి దేవునికి భయపడకయు, మనుష్యులను లక్ష్యపెట్టకయు ఉన్నను, "ఈ విధవరాలు నన్ను తొందరపెట్టుచున్నది గనుక ఆమె మాటి మాటికి వచ్చి గోజాడకుండునట్లు ఆమెకు న్యాయము తీర్చునని తనలోతాననుకొనెను" (లూకా 18:5). దేవుని అన్యాయస్థుడగు న్యాయాధిపతితో యిక్కడ ప్రభువు పోల్చడం లేదు. పట్టువీడని విధవరాలిలా మనలను ఉండమని ఆయన బోధిస్తున్నాడు. భూమిమీద పట్టువీడని దాని స్థానాన్ని ఏదే తీసికొనలేదు. తలాంతు, అంతర్గతంగా దాగియున్న శక్తి, సూక్ష్మ బుద్ధి దాని స్థానాన్ని తీసికోలేవు. సమస్య దేవునియొద్ద లేదు – సమస్య మన యొద్దనే ఉంది. అలా తలంపు నీకు కలుగనప్పుడు ప్రార్థించు. నీవు ప్రార్థించేవరకు ప్రార్థించు. మనం ఎందుకు తట్టుతూ ఉండాలి? "లేదు" అనే జవాబును "మనం ఎప్పుడు తీసికోవాలి?"

ఆత్మను పరిశోధించుకునే ఆలోచనతో ప్రభువు ఈ ఉపమానాన్ని ముగించాడు: "అయినను మనుష్యకుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా?" (లూకా 18:8బి).

"ప్రభువా, నేను ప్రార్థనయందు నమ్మికయుంచను.
నేను నీయందు విశ్వాసముంచుచున్నాను.
విశ్వాసంతో ప్రార్థన చేయ నాకు నేర్పించండి"

---

సూచనలు

[1]Ignace Paderewski was a celebrated Polish concert pianist (1860-1941). [2]Autosuggestion is the process by which a person induces self-acceptance of an opinion, belief, or plan of action.